సాక్షి అనకాపల్లి

ఆదివారం । 23 । ఫిబ్రవరి । 2025



ఒకే రూపం.. అపురూపం

ఒకేసారి 50 మంది కవలలు కనువిందు చేశారు. విశాఖలోని ఓ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమం అలరించింది. 8లో



పుస్తకావిష్కరణ

విశాఖ విద్య: అరసం, ఏయూ తెలుగు శాఖ ఆధ్వర్యంలో హరివెంకటరమణ రాసిన 'బర్మా క్యాంప్ కథలు' పుస్తకాన్ని ఆవిష్కరించారు.



సిరులతల్లికి సహస్ర తులసీదళార్చన

డాబాగార్డెన్స్: విశాఖలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శనివారం సహస్ర తులసీదళార్చన నిర్వహించారు.

కదిలిన యంత్రాంగం

- 'ప్రభుత్వ భూమిని రాసిచ్చారు' కథనానికి స్పందన
- రేగుపాలెం భూములపై విచారణకు కలెక్టర్ ఆదేశం

సాక్షి ఎఫెక్ట్..

యలమంచిలి రూరల్: యలమంచిలి మండలం రేగుపాలెం గ్రామ పరిధిలో సర్వే నెంబర్లు 167/1, 167/3లో ఉన్న 2.91 ఎకరాల ప్రభుత్వ భూమిని యలమంచిలి పూర్వ తహసీల్దార్ ఒకరు ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసిన వ్యవహారంపై కలెక్టర్ విజయ కృష్ణన్ శనివారం విచారణకు ఆదేశించారు. రేగుపాలెం పరిధిలో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ఒక రియల్టర్, సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం పేరిట మ్యుటేషన్ చేసిన వ్యవహారంపై శనివారం సాక్షిలో 'ప్రభుత్వ భూములను రాసిచ్చారు' శీర్షికతో సమగ్ర కథనం ప్రచురితమైంది. ప్రభుత్వ భూములను అడ్డగోలుగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన వైనం జిల్లావ్యాప్తంగా రెవెన్యూ వర్గాల్లో కలకలం రేపింది. ప్రభుత్వ భూములతోపాటు పక్కనే ఉన్న సర్వే నెంబర్లు 164, 165లో శ్మశాన వాటిక, ఎర్రచెరువులను ఆక్రమించుకుని భారీ ప్రహరీ గోడ నిర్మిస్తున్నా అధికార యంత్రాంగం నిస్తేజంగా ఉండడంపై జిల్లా ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అనుమతి లేకుండానే ప్రహరీ నిర్మిస్తున్నా సచివాలయ, పంచాయతీ సిబ్బంది, మండల స్థాయి అధికారులు పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏడేళ్లుగా రేగుపాలేనికి చెందిన రైతు రెడ్డి రమణ ఈ వ్యవహారంపై రాజీలేని పోరాటం చేస్తున్న వైనంపై కూడా జిల్లా అధికార యంత్రాంగం ఆశ్చర్యపోయినట్టు తెలిసింది. ఇదిలా ఉండగా యలమంచిలి నియోజకవర్గంలో సామాజిక మాధ్యమాల్లో శనివారం ప్రచురితమైన సాక్షి కథనం బాగా వైరల్ అయింది. పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల మధ్య ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది. జిల్లా కలెక్టర్ సమగ్ర నివేదిక కోరడంతో యలమంచిలి తహసీల్దార్ కార్యాలయంలో ఈ భూములకు సంబంధించిన ఫైళ్లను కార్యాలయం అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ వ్యవహారంలో మ్యుటేషన్ జరగడం వెనుక అన్ని నిబంధనలు అతిక్రమించినట్టు అధికారులు నిర్ధారణకు వచ్చారు. రీ సర్వేలో సైతం ఇక్కడ ప్రభుత్వ భూములకు ఎల్‌పీఎం నంబర్లు ఎలా కేటాయించారో అర్థంకాక ప్రస్తుత అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దీనిపై యలమంచిలి తహసీల్దార్ కె.వరహాలును సంప్రదించగా రికార్డుల ప్రకారం వాస్తవ నివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపించనున్నట్టు తెలిపారు. ఇదిలా ఉండగా రేగుపాలెం గ్రామ పరిధిలో ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసిన వ్యవహారంలో బాధ్యులపై చర్యలు తీసుకుని, భూములను ప్రభుత్వం స్వాధీనపరచుకునే వరకు ఆందోళన చేయడానికి వామపక్షాలు, కొందరు రేగుపాలెం గ్రామస్తులు సిద్ధమవుతున్నారు.

ధర్మాగ్రహం

- ప్రభుత్వం తీరును నిరసిస్తూ హైవేపై గ్రూప్–2 అభ్యర్థుల రాస్తారోకో



విశాఖలో ఇసుకతోట జాతీయ రహదారిపై గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళన



ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ..



స్పృహ కోల్పోయిన అభ్యర్థిని తరలిస్తున్న స్నేహితులు

ఎంవీపీకాలనీ(విశాఖ): ప్రభుత్వం తీరుపై గ్రూప్–2 అభ్యర్థులు ఆగ్రహించారు. శనివారం సాయంత్రానికి కూడా ప్రభుత్వం నుంచి గాని, ఏపీపీఎస్సీ నుంచి గాని గ్రూప్–2 మెయిన్స్ పరీక్ష వాయిదాపై స్పష్టత రాకపోవడంతో సుమారు వెయ్యి మంది వరకు అభ్యర్థులు రాత్రి 7 గంటల సమయంలో ఎంవీపీ కాలనీలోని ఆర్‌సీ రెడ్డి కోచింగ్ సెంటర్ నుంచి ర్యాలీగా ఇసుకతోట కూడలికి చేరుకొని జాతీయ రహదారిని అష్టదిగ్బంధనం చేశారు. నాలుగు వైపులా రాకపోకలు బంద్ చేయడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. అభ్యర్థులు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, ఏపీపీఎస్సీ చైర్మన్‌లకు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. గ్రూప్–2 మెయిన్స్ పరీక్ష వాయిదా వేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ నిరసనలో భాగంగా పలువురు విద్యార్థులు స్పృహ కోల్పోవడంతో వారిని ఆస్పత్రికి తరలించారు. అధికారులు అభ్యర్థులతో చర్చలు జరిపి శాంతింపజేశారు. రాత్రి 10 గంటల తరువాత అభ్యర్థులు నిరసనను విరమించారు.

బల్క్‌డ్రగ్ పార్క్, మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌లపై ప్రభుత్వం అత్యుత్సాహం ప్రదర్శిస్తోంది. రాజయ్యపేట సమీపంలో నిర్మించబోయే ఈ పరిశ్రమలకు హైవే నుంచి కనెక్టివిటీ రోడ్డు ఏర్పాటు విషయంలో దూకుడుగా వ్యవహరిస్తోంది. ఈ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండానే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జిరాయితీ రైతులకు పరిహారం చెల్లించి, డీ ఫారం రైతులకు మాత్రం అన్యాయం చేసేలా అడుగులు పడుతున్నాయి.

పరిహారం.. పరిహాసం

- సర్కారు అత్యుత్సాహం.. దళిత రైతులకు అన్యాయం
- బల్క్‌డ్రగ్ పార్క్‌కు కనెక్టివిటీ రోడ్డు నిర్మాణం ప్రారంభం
- డీ ఫారం పట్టాదారులతో చర్చలు పూర్తి కాకుండానే పనులకు శ్రీకారం
- జిరాయితీ రైతులకు పరిహారం చెల్లింపు



బల్క్‌డ్రగ్ పార్క్ వరకు రోడ్డు నిర్మాణం కోసం కాగిత వద్ద కొబ్బరి తోటలను తొలగిస్తున్న దృశ్యం



కాగిత డీ ఫారం రైతులకు న్యాయం చేయాలని హోం మంత్రి అనితకు వినతి పత్రం ఇస్తున్న రైతులు

నక్కపల్లి: రాజయ్యపేట, బోయపాడు, వేంపాడు, అమలాపురం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న బల్క్‌డ్రగ్ పార్క్, మిట్టల్, నిప్పన్ ఇండియా స్టీల్‌ప్లాంట్ల కనెక్టివిటీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని ప్రాధాన్యమిస్తోంది. రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించకుండానే రహదారి పనులను శుక్రవారం ప్రారంభించింది. జిరాయితీ రైతులకు పరిహారం చెల్లించి, డీ ఫారం రైతులతో ఇంకా బేరసారాలు ఆడుతోంది. చర్చలు కొలిక్కి రాకుండానే పనులకు శ్రీకారం చుట్టడం దళిత రైతులకు ఆందోళన కలిగిస్తోంది. జాతీయ రహదారిని ఆనుకుని కాగిత, న్యాయంపూడి రెవెన్యూల నుంచి ఈ రోడ్డు నిర్మాణం మొదలవుతుంది. కాగిత జంక్షన్ నుంచి తమ్మయ్యపేట వరకు సుమారు 4.5 కిలోమీటర్ల దూరం కలిగిన ఈ రోడ్డు నిర్మాణానికి సుమారు 60 ఎకరాలు అవసరమవుతోంది. కాగిత, వేంపాడు, న్యాయంపూడి, అమలాపురం, రెవెన్యూ పరిధిలో ఉన్న రైతుల నుంచి భూమిని సేకరిస్తున్నారు. మొత్తం భూమిలో 32 ఎకరాలు జిరాయితీ భూములు కాగా, మిగిలిన 28 ఎకరాలు డీ ఫారం, ప్రభుత్వ భూములు. జిరాయితీ రైతులకు జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న మొదటి, రెండు, మూడు బిట్లకు ఎకరాకు రూ.1.55 కోట్ల చొప్పున, తర్వాత భూములకు ఎకరాకు రూ.60 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించేందుకు ఒప్పందం కుదరడంతో భూములు ఇచ్చేందుకు రైతులు అంగీకరించారు. దీంతో కొంతమంది రైతులకు నష్టపరిహారం వారి ఖాతాల్లో జమ చేశారు.

'డీ ఫారం' రైతులపై చిన్నచూపు

డీ ఫారం పట్టాలు కలిగిన రైతుల్లో ఎక్కువమంది **దళితులే ఉన్నారు. వారికి చెల్లిం**చాల్సిన నష్టపరి**హారం విషయంలో చర్చలు కొలిక్కి**రాలేదు. వీరికి **ఎకరాకు రూ.30 లక్షల చొప్పున** నష్టపరిహారం చెల్లి**స్తామని ఇటీవల నర్సీపట్నం ఆర్డీవో** రైతుల సమా**వేశంలో చెప్పారు. ఈ సమావేశం**లో పాల్గొన్న కొం**తమంది కూటమి నాయకులు** డీ ఫారం భూము**లకు ఎకరాకు రూ.30 లక్షలు** ఇవ్వడం గొప్ప **విషయమేనంటూ నచ్చచెప్పడా**నికి యత్నించారు. **దీనిపై మిగిలిన పార్టీలకు చెం**దిన నాయకులు, **రైతులు అభ్యంతరం వ్యక్తం చేశా**రు. జిరాయితీతో **సమానంగా డీ ఫారం భూములకు** కూడా ఎకరాకు **రూ.60 లక్షల చొప్పున పరిహా**రం చెల్లించాలని **డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహా**రం ఒక కొలిక్కి **రాకముందే ప్రభుత్వం రోడ్డు** నిర్మాణపు పనులు **ప్రారంభించింది. జాతీయరహ**దారిని ఆనుకుని కాగిత వద్ద నష్టపరిహారం చెల్లించిన జిరాయితీ భూముల్లో మామిడి, జీడి, కొబ్బరి తోటలను జేసీబీలతో తొలగించే పనులను శుక్రవారం ప్రారంభించారు. నష్టపరిహారం ఇవ్వని భూములను వదిలేసి మిగిలిన భూముల్లో చెట్ల తొలగింపు పనులు చేపడతామని ఆర్ అండ్ బీ అధికారులు చెబుతున్నారు. ఒక పక్క రైతులతో సంప్రదింపులు జరుపుతూ మరోపక్క రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం పట్ల రైతుల నుంచి అభ్యంతరం వ్యక్తమవుతోంది. డీ ఫారం భూములు కలిగిన వారు దళితులు కాబట్టే ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, తమకు నష్టపరిహారం విషయంలో అన్యాయం చేయాలని ప్రయత్నిస్తోందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలా సంవత్సరాల నుంచి ఇవే భూములను సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని, ఈ భూములు రోడ్డు కోసం తీసుకుంటే జీవనోపాధి కోల్పోతామంటూ వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిరాయితీతో సమానంగా నష్టపరిహారం చెల్లించి భూములు తీసుకోవాలని, కాని పక్షంలో అడ్డుకుని తీరుతామని వారు చెబుతున్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం హోం మంత్రి అనితకు కాగిత గ్రామానికి చెందిన డీ ఫారం పట్టా రైతులు వినతిపత్రం ఇచ్చారు.

చర్చలు జరుగుతుండగానే..



నాకు ఎకరం భూమి ఉంది. ఎప్పుడో మాకు ప్రభుత్వం డీ ఫారం పట్టా ఇచ్చింది. అప్పటి నుంచి వరి సాగు చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. రోడ్డు కోసం మా భూమిని ప్రభుత్వం తీసుకుంటోంది. ఎకరాకు రూ.30 లక్షలు ఇస్తామంటున్నారు. జిరాయితీ భూములతో సమానంగా 60 లక్షలు ఇవ్వాలని కోరుతున్నాం. ఒకపక్క పరిహారం కోసం చర్చలు జరుపుతూనే మరో పక్క పనులు ప్రారంభించడం సమంజసం కాదు.

– బొల్లం సూరిబాబు, కాగిత, డీ ఫారం రైతు

రోడ్డున పడతాం..



డీ ఫారం భూములు కలిగిన వారికి కూడా జిరాయితీ భూములతో సమానంగా రూ.60 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. సగం మాత్రమే ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఇది సరికాదు. దళితులకు ఈ భూములు తప్ప ఏ ఆధారం లేదు. రోడ్డు కోసం భూములు ఇచ్చి మేమంతా రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుంది. పరిహారం విషయంలో మాకు న్యాయం జరగకపోతే భూములు ఇచ్చే ప్రసక్తి లేదు.

– చిట్టుమూరి సత్యనారాయణ, రైతు, కాగిత

విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం



సీజీఆర్ఎఫ్ చైర్మన్ సత్యనారాయణ

అనకాపల్లి టౌన్: విశాఖ నుంచి తూర్పుగోదావరి జిల్లాల వరకు 108 విద్యుత్ సమస్యలను పరిష్కరించి బాధితులకు రూ.14.36 లక్షల నష్టపరిహారం అందజేసినట్టు కన్జూమర్ గ్రీవెన్స్ రెడ్రెసల్ ఫోరం (సీజీఆర్ఎఫ్) చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ తెలిపారు. స్థానిక గవరపాలెం విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల సత్వర పరిష్కారానికి 1912 నంబర్‌కు ఫిర్యాదు చేసి పరిష్కరించుకోవచ్చన్నారు. కాల్ చేసినా పరిష్కారం కాకపోతే మెయిల్, ఆన్‌లైన్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. వినియోగదారులకు నాణ్యమైన కరెంట్‌ను అందించడమే సంస్థ లక్ష్యమన్నారు. విద్యుత్ సరఫరా, నూతన సర్వీసులు, ఓల్టేజ్ హెచ్చు తగ్గులు, తప్పుడు బిల్లింగ్ తదితర సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించుకోవచ్చన్నారు. గడువులోగా సమస్యలు పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకొని, వారి జీతాల నుంచి అపరాధ రుసుం వసూలు చేసి వినియోగదారులకు అందజేస్తామన్నారు. ఈపీడీసీఎల్ ఈఈ రాజశేఖర్, ఏఈ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

అనకాపల్లి: జిల్లాలో 5 మోడల్ స్కూళ్లలో 2025–26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశం కోసం ఈ ఏడాది ఏప్రిల్ 20న జిల్లావ్యాప్తంగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ ఇన్‌చార్జ్ అధికారి జి.ఆర్.గోనాని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రవేశపరీక్ష జరుగుతుందన్నారు. ఐదో తరగతి స్థాయిలో తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు www.crse.ap.gov.in(or)www.apms.apcfss.in ను వీక్షించాలని, పరీక్షలు రాసే విద్యార్థులు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.








ఒకే రూపం.. అపురూపం

డాబాగార్డెన్స్ (విశాఖ): ఒకే పోలికతో ఉన్న ఇద్దరు కవలలు కనిపిస్తే ఒకింత వింతగా చూస్తాం. అదే ఒకేసారి 50 మంది కవలలు కనిపిస్తే సంభ్రమాశ్చర్యానికి గురవుతాం కదా. కవలల దినోత్సవం సందర్భంగా నగరంలోని ఓ హోటల్‌లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 50 మంది కలుసుకున్నారు. ఇలా వీరిని చూసిన వారంతా భలే ఉన్నారే.. అంటూ ముచ్చటపడ్డారు. ఒకే రూపంలో ఉన్న ఇద్దర్ని గుర్తుపట్టలేక తికమక పడ్డారు. ఎంతో సందడిగా కవలల దినోత్సవాన్ని నిర్వహించారు. నిర్వాహకులు విశాఖకు చెందిన రామ్–లక్ష్మణ్, సోంపేటకు చెందిన రామరాజు–లక్ష్మరాజును ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అభినందించారు.




పరిశ్రమల వ్యర్థాలతో తాబేళ్ల మృత్యువాత

- గుడ్లు పొదగడానికి వచ్చి వ్యర్థ జలాలకు బలి
- కనుమరుగవుతున్న అరుదైన ఆలివ్ రిడ్లే తాబేళ్లు



పూడిమడక తీరంలో మృతి చెందిన తాబేళ్లు



తీరానికి కొట్టుకు వచ్చిన తాబేలు కళేబరం

అచ్యుతాపురం రూరల్ : పరిశ్రమల వ్యర్థ రసాయనాల కారణంగా ప్రతి ఏటా వేల సంఖ్యలో తాబేళ్లు మృత్యువాత పడుతున్నాయి. జిల్లాలో అతి పెద్ద మత్స్యకార గ్రామమైన పూడిమడక తీరం వెంబడి నిత్యం తాబేళ్ల మృత కలేబరాలు దర్శనమిస్తున్నాయి. మృత్యువాత పడి తీరానికి కొట్టుకొచ్చిన కళేబరాలు కొన్ని అయితే సముద్ర గర్భంలోనే జల సమాధి అవుతున్న మృత కళేబరాలు ఇంకెన్నో. ప్రతి ఏటా జనవరి నెల మొదలుకొని సుమారు ఏప్రిల్, మే నెలల వరకూ గుడ్లు పొదికేందుకు అనువుగా ఉండే సముద్ర తీరాలను తాబేళ్లు ఎన్నుకుని ఇసుకలో గుంత తీసి గుడ్లు పొదుగుతాయి. మండలంలోని తంతడి మొదలు పూడిమడక శివారు వరకూ అనేక తీర ప్రాంతాల్లో తాబేళ్లు గుడ్లు పొదిగేందుకు అనువైన ప్రదేశాలకు చేరుకుంటాయి. ఈ క్రమంలో స్థానిక పరిశ్రమల నుంచి సముద్ర జలాల్లోకి వ్యర్థ రసాయనాలు కలిసిపోవడంతో రసాయన కాలుష్యం కారణంగా తాబేళ్లు మృత్యువాత పడుతున్నాయి. ముఖ్యంగా అరుదైన ఆలివ్ రిడ్లే తాబేళ్లు పరిశ్రమల వ్యర్థ రసాయనాల కారణంగా కనుమరుగు అవుతున్నాయని స్థానిక మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం చొరవ చూపి తాబేళ్ల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి మహిళకు గాయాలు

కె.కోటపాడు: ఇంటిలో గ్యాస్ సిలిండర్ పేలడంతో మండలంలో భూమిరెడ్డిపాలెం అంగన్ వాడీ మినీ సెంటర్ వర్కర్ ఉమాపార్వతికి శనివారం గాయాలయ్యాయి. ఆమెను స్థానికులు కె.కోటపాడు సీహెచ్‌సీకి తీసుకువెళ్లి వైద్యం అందించారు. మినీ సెంటర్ వర్కర్ ఉమాపార్వతి ఆరోగ్యం కుదుట పడేంత వరకూ ఐసీడీఎస్ అధికారులు ఆమెను ఆదుకోవాలని సీపీఎం నాయకుడు యర్రా దేముడు కోరారు.

శివరాత్రికి భారీ ఏర్పాట్లు

దేవదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ అన్నపూర్ణ



మహారాణిపేట (విశాఖ): మహాశివ రాత్రి సందర్భంగా శైవక్షేత్రాలు ముస్తాబవుతున్నాయి. ఈ నెల 26న శివరాత్రి జాగరణకు సంబంధించి దేవదాయ శాఖ ఏర్పాట్లు చేస్తోంది. నగరంలో పలు ఆలయాలకు ఐదు వేల నుంచి ఏడు వేల మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేస్తున్నట్టు జిల్లా దేవదాయశాఖ సహాయ కమిషనర్ అన్నపూర్ణ తెలిపారు. తాగునీరు, ఉచిత ప్రసాదం, ఆలయాల వద్ద షామియానాలు, విద్యుత్ సౌకర్యం, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే సముద్ర స్నానాలు ఆచరించే భక్తులు కోసం జీవీఎంసీ కూడా ఏర్పాట్లు చేస్తోంది. సాగరతీరంలో దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక గదులను ఏర్పాటు చేస్తోంది. అలాగే ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తోంది.

గ్రూప్–2 పరీక్షకు ఏర్పాటు

- నేడు 16 కేంద్రాల్లో పరీక్ష
- హాజరుకానున్న 11,029 మంది..

మహారాణిపేట (విశాఖ): గ్రూప్–2 పరీక్షకు జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. జిల్లా వ్యాప్తంగా ఆదివారం 16 కేంద్రాల్లో జరగనున్న ఈ పరీక్షకు మొత్తం 11,029 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఉదయం 10 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 5.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఉదయం 9.45 తర్వాత, మధ్యాహ్నం 2.45 తర్వాత వచ్చే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో నిర్దేశించిన సమయానికి సిబ్బంది చేరుకోవాలని కోరారు. పరీక్షల నిర్వహణ కోసం కోఆర్డినేషన్ ఇన్‌చార్జిగా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ నియమించారు. పరీక్షలు వాయిదా వేయాలని కోరుతూ అభ్యర్థులు ఆందోళన చేస్తుండడంతో కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

నగల చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు

గొలుగొండ : కొత్త యల్లవరంలో ఇంట్లో చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ రామారావు తెలిపారు. గ్రామానికి చెందిన సిహెచ్.రమణమ్మ ఈ నెల 12న ధాన్యం తీసుకుని మిల్లుకు వెళ్లింది. ఈ సమయంలో అదే గ్రామానికి చెందిన తాతాజీ అనే వ్యక్తి ఇంట్లోకి చొరబడి రెండు తులాల నెక్లెస్, రెండు తులాల బంగారు చైన్ దొంగలించడం జరిగింది. చోరీపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, క్యూస్‌టీం విచారణ చేసి తాతాజీ చోరీకి పాల్పడినట్టు నిర్ధారించారు. అతని వద్ద నుంచి ఆభరణాలను రికవరీ చేసి, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ తెలిపారు.

14 నుంచి పాడి పశువుల పాల పోటీలు

మాడుగుల: ఉత్తరాంధ్ర పాడి పశువుల పాల పోటీలు వచ్చే నెల 14వ తేదీ నుంచి 16 వరకు విజయనగరం జిల్లా తోటపాలెం వైకుంఠరావు డెయిరీ ఫారంలో జరగనున్నాయని పశుసంవర్ధక శాఖ ఏడీ వి.చిట్టినాయుడు తెలిపారు. ఆధునిక శాస్త్రీయ పరిజ్ఞానాన్ని అనుసరించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ పాల దిగుబడి సాధించడానికే ఈ పోటీలు నిర్వహిస్తున్నారన్నారు. పశువులకు, రైతులకు తగిన వసతి ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



ప్రిన్సిపాల్ రఘు

దేవరాపల్లి : తెనుగుపూడి డా.బీఆర్.అంబేద్కర్ గురుకుల విద్యాలయం (బాలుర)లో 5వ తరగతి, ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ పి.రఘు తెలిపారు. స్థానిక గురుకుల విద్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ 2025–26 విద్యా సంవత్సరానికి గురుకులం లేదా ఆన్‌లైన్‌లో httpr//apbragcet.apcfss.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసు కోవచ్చునన్నారు. దరఖాస్తుల స్వీకరణకు మార్చి 6 తేదీ వరకు గడువు ఉందని, ఏప్రిల్ 6వ తేదీన ప్రవేశపరీక్ష ఉంటుందని తెలిపారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, ఇంటర్ ఫస్టియర్‌కు మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు జరుగుతుందన్నారు. స్థానిక విద్యాలయంలో 80 సీట్లు ఉండగా వీరిలో ఎస్సీలకు–60, బీసీసీ–10, ఎస్టీ–05, బీసీ–04, ఓసీ–01 రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2024–25లో 4వ తరగతి చదివిన వారు 5వ తరగతిలో ప్రవేశానికి అర్హులన్నారు. 2025 మార్చిలో రెగ్యులర్ పద్ధతిలో విద్యనభ్యసిస్తున్న వారు ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశానికి అర్హులన్నారు. అభ్యర్థులు తమ జిల్లాలోని పాఠశాలకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, ఆధార్ కార్డు, ఆధార్ అనుసంధానించిన ఫోన్ తీసుకొని వెళ్లాలన్నారు. అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.లక్షకు మించకూడదన్నారు. మరిన్ని వివరాలకు 8500053374, 9951904105 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

నాణ్యమైన విద్యతో అంగన్‌వాడీలు బలోపేతం కావాలి



కె.కోటపాడులో అంగన్‌వాడీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న పట్నాయక్

కె.కోటపాడు : అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువులు పూర్తి చేసుకున్న బాల బాలికలు తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువులు కొనసాగించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఎం.ఎం.పట్నాయక్ సూచించారు. కె.కోటపాడులో జ్ఞానజ్యోతి కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలను శనివారం పరిశీలించారు. ఆక్టివిటీ బేస్డ్ విద్య ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువులకు చిన్నారులు ఆకర్షితులయ్యేలా చూడాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవోలు డీవీడీ ప్రసాద్, సత్యనారాయణ, సీడీపీవో మంగతాయారు పాల్గొన్నారు.



చోడవరం జెడ్పీ స్కూల్లో నూతన బోధనోపకరణాలను ప్రదర్శించిన డీఈవో

క్షేత్రస్థాయిలో అమలు చేయాలి : డీఈవో

చోడవరం రూరల్ : జ్ఞానజ్యోతి శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసి విద్యాబోధనను చేపట్టాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు జిల్లా విద్యాధికారి గిడ్డి అప్పారావు నాయుడు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రెండో విడత జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమానికి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. మండల విద్యాధికారి సింహాచలం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామిరెడ్డి, రీసోర్స్ పర్సన్లు, సీఆర్‌ఎంటీ నాయుడు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో శతశాతం ఉత్తీర్ణతకు కృషి

- పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
- జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డీడీ నాగ శిరీష



నాతవరం: జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి నాగ శిరీష చెప్పారు. ఆమె మండల పరిషత్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు అయిదు ఉన్నాయన్నారు. చీడికాడ మండలం కోనాంలో, మాడుగుల మండలం తాడిపర్తి, నరసరావుపేటల్లో, నాతవరం మండలం రామన్నపాలెం, తాండవ గ్రామాల్లో గిరిజన ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయని, వాటిలో రెండు బాలికలు, మూడు బాలుర పాఠశాలలు ఉన్నాయన్నారు. వీటిలో మొత్తం 1100మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలను 185మంది విద్యార్థులు రాస్తారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు. విద్యాశాఖ రూపొందించిన స్టడీ మెటీరియల్ అందించి, ప్రత్యేక తరగతుల ద్వారా పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రయత్నం చేస్తున్నామన్నారు.

ఆత్మ స్థైర్యం, శారీరక దృఢత్వం అలవర్చుకోవాలి



స్కౌట్స్ అండ్ గైడ్స్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న డీఈవో గిడ్డి అప్పారావునాయుడు

అనకాపల్లి : విద్యతోపాటు విద్యార్థులకు క్రీడలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్ఎస్ఎస్ వంటి వాటిలో శిక్షణ అవసరమని డీఈవో గిడ్డి అప్పారావు నాయుడు అన్నారు. భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో జాతీయ థింకింగ్ డే వేడుకలను పురస్కరించుకుని స్థానిక ఎన్టీఆర్ క్రీడామైదానంలో సౌట్స్ వ్యవస్థాపకుడు లార్డ్ రోబెర్ట్ పావెల్, బేడెన్ పావెల్ దంపతుల చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసిన ర్యాలీని శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఆత్మస్థైర్యం, శరీర దృఢత్వం, క్రమశిక్షణ వంటి మంచి లక్షణాలు అలవచ్చుకోవాలన్నారు. ఇది ఉద్యోగాలు, ఉన్నత విద్యకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి–2 కోటేశ్వరరావు, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి కొణతాల రత్నకుమారి పాల్గొన్నారు.

శ్రీశైలంకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసు

డాబాగార్డెన్స్: మహాశివరాత్రిని పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే భక్తుల కోసం ఈ నెల 25న ప్రత్యేక సర్వీస్ నడపనున్నట్టు జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పలనాయుడు తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 2 గంటలకు సూపర్ లగ్జరీ బస్సు (రూ.1,230) ద్వారకా బస్‌స్టేషన్ నుంచి బయలుదేరనుందని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 7095605769, 9959225602, 9100109731 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

శివరాత్రికి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 26 అర్ధరాత్రి నుంచి 27వ తేదీ సాయంత్రం వరకు గాజువాక, కూర్మన్నపాలెం, అగనంపూడి ప్రాంతాల నుంచి అప్పికొండకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నట్టు జిల్లా ప్రజా రవాణా అధికారి బి.అప్పలనాయుడు తెలిపారు.

కల్యాణోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు

- హోంమంత్రి అనిత
- ఉపమాకలో పర్యటన



ఉపమాక కల్యాణోత్సవ ఏర్పాట్లపై చర్చిస్తున్న మంత్రి అనిత

నక్కపల్లి : వచ్చే నెల 10 తేదీనుంచి ప్రారంభమయ్యే ఉపమాక వేంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవాలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయనున్నట్టు హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శనివారం ఆమె ఉపమాకలో కల్యాణోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ముందుగా వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై స్థానిక పోలీస్, దేవస్థానం, రెవెన్యూ టీటీడీ అధికారులతో కలసి సమీక్షించారు. ఇటీవల టీటీడీ చైర్మన్ నాయుడును కలిసి ఉపమాక ఆలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించడం జరిగిందన్నారు. ఘాట్ రోడ్డు నిర్మాణం, మెట్ల మార్గం ఆధునికీకరణ, కల్యాణ మండపం, కాటేజీలు, తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు, డార్మిటరీలు, ఉపమాక నుంచి నక్కపల్లి వరకు రోడ్డు విస్తరణ, గోవింద నామాలు ఏర్పాటు తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. హెటిరో వారి సాయంతో మాడవీధుల్లో సీసీ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బారికేడ్లు, క్యూకాంప్లెక్స్‌లు, మరుగుదొడ్లు, శానిటేషన్, తాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. పుష్కరిణి వద్ద కూడా పటిష్టమైన రక్షణ చర్యలు చేపడతామన్నారు. స్వామివారికి చెందిన స్వర్ణాభరణాలు ఐదురోజుల పాటు అలంకరించనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని సీఐ కుమారస్వామికి సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. దేవస్థానం మాజీ చైర్మన్‌లు కొప్పిశెట్టి బుజ్జి, కొండబాబు, ప్రధానార్చకులు వరప్రసాద్, అర్చకులు కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన ఈత సరదా

కెనాల్‌లో పడి తొమ్మిదేళ్ల బాలుడు మృతి

కంచరపాలెం: ఈత సరదా ఆ బాలుడ్ని ప్రాణాలను బలిగొంది. కన్నవారిని తీవ్ర శోకంలో నెట్టింది. జ్ఞానాపురం పరిధి సెబాస్టియన్ కాలనీకి చెందిన బి.తరుణ్ (9)..కంచరపాలెం రామ్మూర్తిపంతులుపేట ప్రాథమిక పాఠశాల్లో ఐదో తరగతి చదువుతున్నాడు. శుక్రవారం పాఠశాలకు వెళ్లి తిరిగొచ్చే సమయంలో స్నేహితులు హర్షవర్దన్, సుధీర్, విశాల్‌తో కలిసి జ్ఞానాపురం రైల్వే స్టేషన్ సమీపంలోని కెనాల్‌లో ఈత కొట్టేందుకు వెళ్లారు. ఆ సమయంలో తరుణ్ గల్లంతయ్యాడు. స్నేహితులంతా భయపడి ఇంటికి వెళ్లిపోయారు. సాయంత్రం దాటినా తరుణ్ ఇంటికి రాకపోవడంతో కంగారుపడిన తల్లి పల్లవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కంచరపాలెం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఇదిలావుండగా శనివారం ఉదయం కెనాలో తరుణ్ శవమై కనిపించాడు. దీంతో తోటి స్నేహితులను నిలదీయగా కెనాల్‌లో స్నానం చేసేందుకు వెళ్లామని చెప్పారు. అల్లారుముద్దుగా పెంచుకున్న తరుణ్ మృతి చెందడంతో తల్లి పల్లవి కన్నీరుమున్నీరుగా విలపించింది. కంచరపాలెం సీఐ రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

■ ODL / Online Degree, PG, MBA, MCA Course Admissions in Govt. Univ. Low Fees. Eligible all Jobs, Gaurantee Pass. Cont : 79972 96796 [V- 12337]

TRAINING CLASSES

■ SAP BODS MIGRATION Real Time Training with Placemtn Assistance. Elg : Any Graduation, Career & Education Gaps. Min Sal : 1 L/M. Ph : 93928 11359 [V- 6681]

Real Estate

■ 30ని॥ EMI సదుపాయంతో VUDA & RERA అప్రూవ్ లేఅవుట్‌లో ఇంటి స్థలం మీ సొంతం చేసుకోండి Per.sq. 8999/-(మీరు ఈ ఉగాది లోపు ప్లాట్ బుక్ చేసుకున్నారంటే 7500/-Fixed Price) 9963879014 [G-9704]

■ MNC company requires 10 to 100 acres of land in and around 60Km radius of vizag.AP For out right purchase. ✆ : 8179477588 [R-1151066]

COMMERCIAL FOR SALE

■ Vijayawada, Bhavanipuram, 1519 sq.yds, Open land for sale. Commercial use, By-Pass Road, Beside Bhashyam School. Ph: 9949321555, 9848041664 [HA-99850]

FLAT FOR SALE

■ Dlx 3 BHK 1700 Sft. @ P.M.Palem, Car Shed Jn. East facing, 5 Floors, Each floor one Flat Few Flats Available. Ph : 82971 43787 [V- 13295]

■ 2BHK, 3BHK Flats for sale. East facing at Annamraju Layout, kommadhi. At reasonable price, Direct parties only. Ph : 95506 66195 [V- SCA25001617]

■ పెందుర్తి BRTS దగ్గరలో ద్వాక్రా ఆఫీస్ దరి N/F 117, 127, 140 చ॥గ॥ 3 బిట్లు లేదా మొత్తంగా అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్. సెల్: 99853 44833. [V- 700]

■ North facing fully furnished 2 BHK flat on 2nd Floor at CBM Compound is for sale, contact 7011932601 [SCA-25001707]

RENT/LEASE

Commercial Space at MARRIPALEM For Rent/Lease
Location: Aishwarya Towers
Opp. Marriott Hotel Facing National Highway
1st & 2nd Floor: 4600 Sft
4th Floor: 2300 Sft
Suitable: Bank, Hospital, Clinic, Businesses, Office Space, Beauty Saloon
✆ 93929 11313

FOR SALE

INDUSTRY FOR SALE AT ANAKAPALLI
150 Tons per Hour Running Condition Stone Crusher Equipment for sale
99483 22608
78938 86333

■ 3BHK 1440 Sft. Flat for Sale at CID Office, Dharapalem, Near to Simhachalam New Toll Gate to Temple way. Ph : 80199 96677, 97057 74886 [V- 13305]

HOUSE FOR SALE

■ గాజువాక కూర్మన్నపాలెం తిరుమల నగర్‌లో ఉడా అప్రూవ్ 200 గజాల్లో ఉన్న గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న S/F ఇల్లు అమ్మకం. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. ఫోన్ : 98850 80092 [V- 13418]

■ చినముషిడివాడ క్రాంతినగర్‌లో డూప్లెక్స్ ఇల్లు & ఐనాడు జం॥ దగ్గరలో 200sqy E/F స్థలం అమ్మకంనకు కలవు. ఫోన్ : 94416 20008, 91001 08540 [SCA25001687]

■ Gajuwaka High School Road Opp. Library, 300 Sft., Ground, 1st & 2nd Floor Individual house for Sale . Contact : 77021 64364 [V- 13338]

■ VUDA 3 BHK Duplex Houses for Sale. 2400 Sft. with Car Parking at Sujathanagar, Teachers Layout. Contact : 98482 15235, 0891-2558326 [V- 13294]

www.sakshi.com

PLOT FOR SALE

■ K. కోటపాడు & దేవరాపల్లికి 2 కి.మీ.లో 1 Year లో మీరు కొన్న Plot మీద 40% ఆదాయం, Layout లోనే అన్ని డెవలప్మెంట్స్‌తో 100 చ.గ. రూ. 5,99,999/-కే Spl. ఆఫర్. ఫోన్ : 97004 77222 [V- 6674]

■ వర్కింగ్ / రిటైర్డ్ ఉద్యోగులకు సువర్ణావకాశం (M/F). వైజాగ్ / హైదరాబాద్ లలో ప్రముఖ సంస్థలో మేనేజర్ గా పనిచేయుటకు. అర్హులకు మంచి ప్యాకేజీ. F/P టైమ్. వయస్సు : 35 సం॥ & ఆపైన. ఫోన్: 87902 10099 / 90003 28677 [V- 3407]

■ VMRDA అప్రూవ్ Plots విశాఖపట్నంలో అతి తక్కువ ధరలో లోన్ సౌకర్యముతో అమ్మకానికి కలవు. విజయనగరం, శ్రీకాకుళంలలో కూడా కలవు. ఫోన్ : 73821 31365 / 90307 72194 [V- 3397]

■ పెందుర్తి-ఆనందపురం హైవే నీలకుండీలు దగ్గర గిడిజాలలో వుడా అప్రూవ్ E/F 100గ॥ 6 లక్షలు & పెందుర్తి దగ్గర అక్కిరెడ్డిపాలెంలో వుడా అప్రూవ్ 270 గజాలు & ఇండివిడ్యుల్ ఇల్లులు & గండిగుండం దగ్గర రామవరంలో 18సెంట్లు (N/F) ఫోన్ : 9885166445 [SCA25001405]

■ 267 Sq.Yrd, East Facing, VUDA Approved, Well Developed Gated Community, 7KM to Simhachalam, Near : NH-16, (6 Lines), Per Sq.Yrd : 18.5K Negotiable. Ph: 90328 51111. [V- 13357]

■ బంపర్ ఆఫర్ కే రూ.6లక్షలకే 120గ గేటెడ్ కమ్యూనిటీలో హౌసింగ్ ప్లాట్లు HMDA పరిధిలో కలవు రిజిస్ట్రేషన్ ఫ్రీ. ఫోన్: 6309771255/ 7799717179 [SCA25001761]

Services

BUSINESS OFFER

■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబి డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 96430 10487, 8376089771, 011-25920179 [DA-6239]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 13197]

MARRAGE SERVICES

■ పెళ్లికాని ఆడపడుచులకు శుభవార్త : కట్నకానుకలు ఖర్చులేని, కులమత భేదం లేని యువతలకు ఉచితంగా పెళ్లి సంబంధాలు చూడమడును. మీ వివరాలను వాట్సాప్ లేదా ఫోన్ చేసి తెలియపర్చగలరు. ఫోన్ : 63056 36324, 63014 02076 [V- 5030]

Wanted

■ Wanted Teachers & Incharges for both Primary & Higher Sections for Visakha Friends & Educational Society. Ph : 90146 87102, 94928 16764 [V- 12350]

■ 2 వీలర్ హెల్మెట్స్ & యాక్సెసరీస్ షోరూంలో పనిచేయుటకు స్టాఫ్ (Male / Female) కావలెను. మంచి జీతం ఇవ్వబడును. Timings 10am to 9pm. ఫోన్ : 83742 51708 [V- 13417]

■ Walk-in-Interview : 3 దశాబ్దాలుగా I.S.O సర్టిఫైడ్ అగ్రగామి సంస్థ క్రొత్తగా ప్రారంభించు Regional Office నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. 1) Regional Manager - 5, 2) Project Manager - 10, 3) B.D.Os - 15. అర్హత : Age : 35+, M/F, F/P time. Finance / Retd / VRS / Insurance రంగాలలో అనుభవం. స్త్రీలకు ప్రాధాన్యత, Office Work only, No Field Work. ఆదాయం : రూ. 80,000/- ఆ పై. పోస్టు, జీతం, ఇన్సెంటివ్ ఇంటర్వ్యూ సమయంలో చెప్పబడును. ఇంటర్వ్యూ ఈరోజు, రేపు. S.Visweswara Rao. ఫోన్ : 99854 61280 [V- 717]

■ టైలరింగ్ వచ్చిన 30 మంది స్త్రీలు కావలెను. కుట్టడం వస్తే చాలు, మా వద్ద లేదా మీ ఇంటి వద్దే వర్క్ ఇస్తాం. టెలీ కాలర్స్, హౌస్ కీపర్స్ - 5, 50 సం॥ లోపు వారు కాలెను. ఫోన్ : 80196 24719 [V- 823970]

■ మాతృశ్రీ హోం కేర్ నందు వృద్ధులకు సేవ చేయుటకు (Male / Female) కేర్ టేకర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. ఫోన్ : 99590 22644 [V- 12]

■ మా ద్వారా 50 వేలతో ఇన్సూరెన్స్ పాలసీ తీసుకొన్న వారికి "సిస్టం ఫ్రీగా" ఇవ్వబడును. డేటా వర్క్ నేర్పించబడును. మార్కెటింగ్ చేయువారికి కమీషన్, ప్రమోషన్, స్టైఫండ్ / జీతం ఇవ్వబడును. ఫోన్ : 63001 72408 [V-2751]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, ద్రోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30 సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44622 [B-1266928]

■ Hiring Immediately Nursery to 10th Female Teachers for all Subjects upto 18K & Helpers 9K & Wanted PRO's (M/F) Gajuwaka, Kurmannapalem, Ph : 92992 56828, 70131 20064 [V- 12320]

■ డాబాగార్డెన్స్ లో పనిచేయుటకు టెక్నీషియన్ / హౌస్ కీపింగ్ స్టాఫ్ (M/F) మరియు వాచ్‌మెన్ ఫ్యామిలీ కావలెను. ఫోన్ : 63051 36877 / 85003 65736 [V- 6682]

■ హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18K. Ph: 9640258899, 9640468899 [SCA25001814]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ Hyd & Vja బ్రాంచీలకు 10th ఆపై చదివిన20-50 సం॥ స్త్రీ/పు టెలికాలర్స్, సూ॥వైజర్లు, అడ్మిన్లు, అకౌంటెంట్లు,కా॥.బో+వ+జీ20-30వేలు . ఫోన్ 9491651122, 9491821122 [SCA25001389]

■ హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పనిచేయుటకు నర్సులు, కేర్ టేకర్లు, ఆడ/ మగ/ జంట కావలెను. ఫోన్: 9347556162/ 8309615249 [DA-56921]


■ ద్వారకానగర్‌లో ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీకి పనిచేయుటకు 3 సంవత్సరాల పైన అనుభవం కలిగి వయస్సు :30-50 మధ్య ఉన్న డ్రైవర్ కావలెను. జీతం : 16000-18000 ఆసక్తి గల వారు సంప్ర : 99480 59333 [HA-294]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.



అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అసెట్ రికవరీ బ్రాంచ్. డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇ-వేలం తేది & సమయం : 11-03-2025, ఉ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

[illegible]

https://baanknet.com

www.unionbankofindia.co.in

తేది : 21.02.2025, స్థలం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

ఘనంగా ఉరుసు ఉత్సవం


చందనం ఊరేగింపు

కశింకోట: చింతలపాలెంలో హజరత్ కాలేశావలి బాబా దర్గా ఉరుసు షరీఫ్ (చందనోత్సవం) శనివారం సాయంత్రం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా చందనాన్ని సంప్రదాయంగా నరసింగబిల్లి, జెట్టపురెడ్డితుని, చింతలపాలెం గ్రామాల్లో ఊరేగించారు. అనంతరం దర్గాలో బాబా సమాధికి చందనం పూశారు. చాదర్లు కప్పి పూలు జల్లి ముస్లింలు ప్రార్థనలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి ఎక్కువగా ముస్లింలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలేశావలి బాబా దర్గా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ గౌస్ అహ్మద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

గ్రూప్-2 మెయిన్స్ వాయిదా వేయాలి



మాట్లాడుతున్న వియ్యపు రాజు

అనకాపల్లి: గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను తక్షణమే వాయిదా వేయాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వియ్యపు రాజు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఏఐవైఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రోస్టర్ పాయింట్లను సవరించిన తర్వాతే గ్రూప్-2 మెయిన్ పరీక్ష నిర్వహించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రావడం కోసం నిరుద్యోగులను మోసం చేసిందన్నారు. రోస్టర్ పద్ధతి కాకుండా ఏళ్ల తరబడి కోచింగ్ తీసుకుంటున్న నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలను పరిష్కరించండి


మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సుభాషిణి

కశింకోట: అధికారులు సమన్వయంతో ప్రజల నుంచి వచ్చే భూ సమస్యలపై ఫిర్యాదులను పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి ఎల్.వి. సుభాషిణి ఆదేశించారు. మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం కశింకోటలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీవో వి.వి. రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

బెల్లం ధరలు



అనకాపల్లి బెల్లం మార్కెట్‌కు శనివారం 7,868 దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	3,700	4,670
మొదటి రకం	3,550	4,230
రెండో రకం	3,180	3,720
మూడోరకం	2,990	3,150

అనకాపల్లి సినిమాలు

రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ : రాజా
ఆరెంజ్ : సత్యనారాయణస్క్రీన్-1(ఉదయం)
పుష్ప-2 : సత్యనారాయణస్క్రీన్-1(మ్యాట్నీ, 1,2 షోలు)
జాబిలమ్మ నీకు అంత కోపమా : సత్యనారాయణ స్క్రీన్-2
తండేల్ : పర్తిసాయి
సంక్రాంతికి వస్తున్నాం : షిర్డీసాయి
సూర్య కృష్ణన్ : వెంకటేశ్వర(ఉదయం)
తల : వెంకటేశ్వర(మ్యాట్నీ, 1, 2 షోలు)
సై : శ్రీసత్య
రామం రాఘవం : రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 66 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-6 యూనిట్లు, బీ పాజిటివ్-23 యూనిట్లు, ఓ పాజిటివ్-35 యూనిట్లు, ఏబీ పాజిటివ్-2 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వ ఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్ బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్ (9703619706)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శనివారం 385 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 333 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి 08924-223595 నంబరును సంప్రదించవచ్చు.

మరుగు.. పరుగు!


ఎంపీడీవో కార్యాలయం


డీఆర్‌డీవో కార్యాలయం

- ప్రభుత్వ కార్యాలయాల వద్ద కానరాని మరుగుదొడ్లు
- కొరవడిన మౌలిక సదుపాయాలు
- వివిధ పనులపై వస్తున్న ప్రజల ఇక్కట్లు
- జిల్లా కేంద్రంలో ఇదీ దుస్థితి

అనకాపల్లి: జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత అనకాపల్లికి ఎంతో ప్రాధాన్యత పెరిగింది. ఇక్కడకు ఎంతోమంది వివిధ పనులపై వస్తుంటారు. వారికి కనీస సదుపాయాలు కానరావడం లేదు. దాంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద మరుగుదొడ్లు లేక శారదా నదివైపు పరుగులు తీయాల్సిన దుస్థితి నెలకొంది. ఇక్కడ శారదానది మార్గంలో ప్రధాన రహదారి ఆనుకుని ప్రభుత్వ కార్యాలయాల కాంప్లెక్స్ ఉంది. దీని ఆవరణలో తహసీల్దార్, మండల పరిషత్, ప్రభుత్వ పింఛన్ ట్రెజరీ, డీఆర్‌డీఏ కార్యాలయాలు ఉన్నాయి. పట్టణంతోపాటు మండలంలో 2.8 లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. వివిధ పనులపై వచ్చే సామాన్యులతోపాటు ఎంపీటీసీ, సర్పంచ్‌లు, తదితరులతో ఆయా కార్యాలయాలు నిత్యం రద్దీగా ఉంటున్నాయి. గంటల కొద్దీ వేచి ఉండే వీరికి నిలువ నీడ లేకుండా పోయింది. కనీసం మరుగుదొడ్లు లేక అవస్థలు పడుతున్నారు.

తాగునీటి వసతి లేమి..

వివిధ పనులపై నాలుగు కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కనీసం తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయలేదు. వృద్ధులు, దివ్యాంగులు, ప్రభుత్వ పెన్షన్‌దారులు రహదారులపై దుకాణాల్లో తాగునీటిని కొనుగోలు చేసుకుని తాగే పరిస్థితి ఏర్పడింది. వేసవి దృష్టిలో పెట్టుకుని తాగునీటిని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మరుగుదొడ్లు అధికారులకే...

నాలుగు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నాలుగు మరుగుదొడ్లు స్త్రీ, పురుషులకు వేర్వేరుగా ఉన్నాయి. ఇవి ప్రజలు వినియోగించుకునే అవకాశం లేదు. అధికారులు మాత్రమే వినియోగిస్తున్నారు. దాంతో ప్రజలు దూరప్రాంతాలకు, శారదానది ఒడ్డున బహిర్భూమికి పరుగులు తీస్తున్నారు. మహిళలు తమ బాధ ఎవ్వరికీ చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిషత్ కార్యాలయం మేడపైన సమావేశాలు నిర్వహించేటప్పుడు అక్కడికి వచ్చు జనం ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. దాదాపు ఇదే తరహా పరిస్థితులు జీవీఎంసీ, ఆర్డీవో, పంచాయతీరాజ్, ఇతర శాఖ కార్యాలయాల వద్ద ఉన్నాయి. అయితే పట్టణ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో సులభ్ కాంప్లెక్స్‌లు అందుబాటులో ఉండడం వల్ల అక్కడికి మహిళలు వెళ్లి వారి అవసరాలు తీర్చుకుంటున్నారు. శారదానది ఒడ్డున సులభ్ కాంప్లెక్స్ లేకపోవడంతో మరుగు సమస్యకు వెళ్లిన వృద్ధులు లాంటి వ్యక్తులు నదిలో పడి మృత్యువాత పడుతున్నారు. రెండు మాసాల క్రితం ఒక వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఇప్పటికైనా అధికారులు ప్రజలకు ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.


తహసీల్దార్ కార్యాలయం

కానరాని స్వచ్ఛత....

ఆయా కార్యాలయాల ఆవరణలో స్వచ్ఛత కానరావడం లేదు. చెత్త వేసేందుకు బుట్టలను ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలమయ్యారు. చెత్తాచెదారాలతో దర్శనమిస్తున్న కార్యాలయాల బయట ఉండేందుకు ఇబ్బంది పడుతున్నారు.

చాలా ఇబ్బంది పడుతున్నాం...



తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని నాలుగు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరుగుదొడ్లు, కుర్చీలు, బల్లలు లేవు. నిలబడి ఉండే పరిస్థితి ఏర్పడింది. పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు.
– ఓం నమఃశివాయ, అనకాపల్లి

ప్రజా ప్రతినిధులకు ఇబ్బందే...



మరుగు సమస్య మాకూ ఉంది. ఎప్పుడైనా కాలకృత్యాలు తీర్చుకోవాలంటే దూరంగా వెళ్లిపోతున్నాం. అధికారులు చొరచూపి జనాలకు సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి.
– పంచదార్ల కన్నారావు, ఎంపీటీసీ, తుమ్మపాల, అనకాపల్లి

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన


నాలుగురోడ్ల జంక్షన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ, సీపీఎం నాయకులు

అనకాపల్లి టౌన్: కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి ఏమాత్రం ఉపయోగంలేదని, దీనిని ప్రజలందరూ వ్యతిరేకించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి కె లోకనాథం కోరారు. గతంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సీపీఐ, సీపీఎం నాయకులు శనివారం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ పేదలకు అండగా నిలిచిన ఉపాధి హామీ పథకంలో రూ.60 వేల కోట్లు బడ్జెట్‌లో కోత విధించారని, విద్య, వైద్య, వ్యవసాయ రంగానికి బడ్జెట్ తగ్గించారని ఆరోపించారు. కార్పొరేట్లకు ప్రయోజనం కలిగే విధంగా బడ్జెట్లో అనేక రాయితీలు కల్పించారని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలు బ్యాంకులకు బకాయిలు ఉన్న రూ.10 వేల కోట్ల రుణాలను మాఫీ చేశారని, తిరిగి వారికి అప్పులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆరోపించారు. ఇటీవల అమెరికా వెళ్లిన ప్రధాని మోదీ దేశ ప్రయోజనాలను ఫణంగా పెట్టి అమెరికాకు 5 లక్షల కోట్ల మేర మేలు జరిగేలా చమురు ఉత్పత్తులు, యుద్ధ విమానాల ఒప్పందాలు చేసుకున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు బి. వెంకటరమణ, జి. కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. శంకరరావు, గంటా శ్రీరామ్, గనిశెట్టి సత్యనారాయణ, ఆర్. దొరబాబు, సన్యాసిరావు, జిల్లా కమిటీ సభ్యులు వి.వి. శ్రీనివాసరావు, అల్లు రాజు, బి. ఉమామహేశ్వరావు, జి. సుభాషిణి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

మునగపాక: మండలంలోని పాటిపల్లి మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పీపీఎస్ శ్రీలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి వచ్చే నెల 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు రూ.150, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌లకు రూ.75 వంతున రుసుం చెల్లించాలన్నారు. ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు.

దత్తత గ్రామాల అభివృద్ధికి కృషి


అధ్యాపక సిబ్బందితో సమావేశమైన రీజనల్ కో-ఆర్డినేటర్ పావని

కశింకోట: స్థానిక రాజీవ్‌గాంధీ పాలిటెక్నిక్ కళాశాల పరిధిలో ఎంపిక చేసిన దత్తత గ్రామాల్లో సర్వే నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ప్రిన్సిపాల్ భీమిశెట్టి ఉమా శంకర్ తెలిపారు. కశింకోట, బయ్యవరం, జమాదులపాలెం, తేగాడ, పిసినికాడ గ్రామాలను దత్తత తీసుకున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో ఆయా గ్రామాల్లో సర్వే నిర్వహించి అక్కడ కావలసిన అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. రీజనల్ కో-ఆర్డినేటర్ బి. పావని ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులతో ఈ విషయమై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం దత్తత గ్రామాల్లో బయ్యవరం, పిసినికాడ గ్రామ సచివాలయాలను సందర్శించారు. కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ ప్రిన్సిపాల్ కె. శివ, విభాగాధిపతులు రమణకుమార్, గణేష్, ఆఫీసు సూపరింటెండెంట్ కె. శివరాం పాల్గొన్నారు.

తాళ్లపాలెంలో పారిశుధ్య డ్రైవ్


పారిశుధ్యం ప్రజలకు అవగాహన కలిగిస్తున్న ఎంపీడీవో రవికుమార్

కశింకోట: తాళ్లపాలెంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లపై చెత్తా చెదారాలను తొలగించారు. పారిశుధ్య నివారణకు సహకరించాలని ఎంపీడీవో వి.వి.రవికుమార్ కోరారు. కార్యదర్శి ఎస్. సత్యారావు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయొద్దు

కశింకోట: పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎంపీడీవో వి.వి. రవికుమార్ పంచాయతీ సిబ్బందిని హెచ్చరించారు. మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన పారిశుధ్య పనులపై శనివారం కశింకోట మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రోడ్లపై మురుగు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా పంచాయతీ ట్రాక్టర్, రిక్షాల్లో వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. ఈవోపీఆర్డీ ఎం. వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు ఎస్. రామచంద్రరావు, ఎస్. సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో పారిశుధ్య పనులు


రేబాక ఎస్సీ కాలనీలో రోడ్డుపై తుప్పలను తొలగిస్తున్న సిబ్బంది

తుమ్మపాల: మండలంలో రేబాక గ్రామంలో శనివారం ఉపాధి కూలీలు, పారిశుధ్య కార్మికులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఇక్కడ ఎస్సీ కాలనీలో రోడ్డుకు ఇరువైపులా మూసివేసిన కంచె చెట్లను తొలగించి రోడ్డుపై చెత్తను తొలగించారు. ఈ నెల 22న సాక్షిలో ప్రచురితమైన 'స్వచ్ఛత ఎక్కడ?' అనే శీర్షికపై డీపీవో శిరీషారాణి స్పందించారు. గ్రామ రోడ్లపై చెత్తతో పాటు పరిసరాలను పరిశుభ్రం చేయాలంటూ పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావును ఆదేశించారు. దాంతో ఉదయం నుంచి గ్రామంలో పారిశుధ్య పనులు చేశారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీ రోడ్లను శుభ్రం చేసినట్లు ఆయన తెలిపారు. పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపడతామన్నారు. ప్రతి శనివారం గ్రామంలో క్రమ పద్ధతిలో స్వచ్ఛత కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ జి.ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు


సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు

అనకాపల్లి: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు అన్నారు. స్థానిక నూకాంబిక ఆలయ రహదారిలోని ఓ ఫంక్షన్ హాల్లో ఉపాధ్యాయులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని, సర్వీస్ రూల్స్ తెచ్చి ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. గత ఎమ్మెల్సీ వల్ల ఒక ఉపాధ్యాయ సమస్య పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు డి.జి.నాథ్, ప్రధాన కార్యదర్శి పెద్దినాయుడు, వర్కింగ్ అధ్యక్షుడు విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల ఉత్సవం


కశింకోటలో వెలంపేట గౌరీపరమేశ్వరుల విగ్రహం ఊరేగింపు


మ్యూజికల్ ఆర్కెస్ట్రా ప్రదర్శన

కశింకోట: స్థానిక వెలంపేట గౌరీపరమేశ్వరుల(గౌరమ్మ) ఉత్సవం శనివారం రాత్రి ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గౌరమ్మ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై నిలిపి ఆలయం నుంచి మ్యూజికల్ ఆర్కెస్ట్రాతో పాటు మహిళల కోలాటాలతో ఊరేగింపు ప్రారంభించారు. అక్కడి నుంచి గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా దారి పొడవునా భక్తులు గౌరమ్మను దర్శించుకొని చీరలు, అరటి గెలలు, తదితర రూపాల్లో అమ్మవారికి కానుకలు సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు వేగి గోపీకృష్ణ, తదితరులు గౌరమ్మను దర్శించి పూజలు చేశారు. ఉత్సవం సందర్భంగా పంచాయతీ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ, రిక్షా స్టాండ్ వద్ద ముఖ ద్వార అలంకరణ ఆహూతులను ఆకట్టుకుంది. ఆకాశ చక్రంపై తిరుగాడటం, ఫోంపై పిల్లలు జారుతూ ఉత్సాహంగా గడిపారు. ఉత్సవంలో తినుబండారాలు, ఆట వస్తువులు, అలంకరణ వస్తువులు, ఇంటి వంటింటి సామాన్లు వగైరా అమ్మకాలు జోరుగా సాగాయి. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

వైభవంగా గౌరీ పరమేశ్వరుల నిమజ్జనోత్సవం

కోటవురట్ల: జల్లూరులో గౌరీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఘనంగా నిమజ్జనం చేశారు. మూడు రోజుల ఉత్సవాలలో భాగంగా ఆఖరి రోజు శనివారం భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా సారెతో ఊరేగింపు చేసి సమీపంలోని కోనేటిలో నిమజ్జనం చేశారు. ప్రసాద వితరణ చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నిమజ్జనోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వివాదాలకు దూరంగా ఉండాలి


మాట్లాడుతున్న డీపీవో శిరీషారాణి

మునగపాక: గ్రామాల్లో వివాదాలకు అవకాశం లేకుండా సోదరభావంతో మెలగాలని డీపీవో శిరీషారాణి కోరారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు కక్షిదారులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ వివాదాలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామ స్థాయిలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా ప్రతి ఒక్కరూ అన్నదమ్ముల్లా వ్యవహరించాలని, తద్వారా ప్రశాంతంగా ఉండవచ్చన్నారు. తహసీల్దార్ ఎస్.ఆదిమహేశ్వరరావు, ఎంపీడీవో ఎం.ఉషారాణి, ఎస్ఐ పి.ప్రసాదరావు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి షేయాజ్ ఖాన్

నర్సీపట్నం : మార్చి 8న జరగనున్న లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి పి.షేయాజ్ ఖాన్ పిలుపునిచ్చారు. న్యాయస్థానం ఆవరణలో శనివారం పోలీసు, బ్యాంక్, ఫారెస్ట్, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కటి వేదిక అన్నారు. కోర్టుల చుట్టూ తిరిగి సమయం, ధనం వృథా చేసుకోకుండా సామరస్య వాతావరణంలో కేసులు పరిష్కరించుకోవచ్చన్న విషయాన్ని కక్షిదారుల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. పరిష్కరించుకునేందుకు ముందుకు వచ్చిన వారి జాబితాను సిద్ధం చేసుకుని, లోక్ అదాలత్‌కు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రోహిత్, డీఎస్పీ శ్రీనివాసరావు, డీఎఫ్‌వో ఎం.శామ్యూల్, టౌన్, రూరల్ సీఐలు గోవిందరావు, రేవతమ్మ, ఎస్ఐలు పాల్గొన్నారు.

హైబ్రిడ్ వంటకాలు అనారోగ్య కారకాలు


విద్యార్థుల స్టాల్‌లో ప్రిన్సిపాల్, సిబ్బంది

చోడవరం రూరల్ : హైబ్రిడ్ వంటకాలు, రసాయనాలతో కూడిన పంటలు అనారోగ్య పరిస్థితులకు దారితీస్తున్నాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.కిరణ్‌కుమార్ అభిప్రాయపడ్డారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కారణంగానే కళాశాలలో అమ్మ చేతి వంటకాలు, విద్యార్థులు స్వయంగా చేసిన ఆర్గానిక్ వంటకాలను ప్రదర్శించి, మార్కెటింగ్ స్కిల్స్, నైపుణ్యాలను పెంపు చేసుకోవడానికి వీలుగా విద్యార్థులకు ఈ అవకాశం కలిగించినట్టు తెలిపారు. ఫుడ్ ఫెస్ట్ కోఆర్డినేటర్ రత్నభారతి, సభ్యులు రాధాకృష్ణ, సూర్యవతి, బి.పిచ్చమ్మ నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉన్నత పాఠశాల, పాలిటెక్నిక్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారు. సుమారు 50 స్టాల్స్ ఏర్పాటు చేయగా అన్నింటిలోని వస్తువులు అమ్ముడుపోయాయి. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఐ.వి.వి.సత్యవతి, వి.అప్పలనాయుడు, ఎన్ఎస్ఎస్ పిఓలు డి. మాల్యాద్రి, కృష్ణారావు, మల్లిబాబు పాల్గొన్నారు.

IndusInd Bank - CFD
COMMERCIAL VEHICLES FOR SALE
APE AUTO DX CNG BS VI
2023 MODEL AP39 UQ 6235
Cell : 99594 47962
D. No. 9-2-20, Near Railway Station,
RING ROAD, ANAKAPALLE.

అప్పన్నను దర్శించుకున్న నేవీ అధికారి

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని ఈస్టర్న్ నేవల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ ఫ్లాగ్ అధికారి వీఎడీఎం రాజేష్ పెండర్కర్ శనివారం దర్శించుకున్నారు. ఆలయంలోని కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. ఆయన పేరిట అర్చకులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అప్పన్నకు వైభవంగా కల్యాణం

సింహాచలం : శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామికి శనివారం నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపంలో వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను వేంజేపచేసి ఉదయం 9.30 గంటల నుంచి కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్ర బెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు తదితర ఘట్టాలతో కల్యాణం నిర్వహించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి :
9010973030, 9010546644, 9951602901
Office mail : sakshiadvtvsp@gmail.com